# హర్ హైనెస్....

మేచ్ బాక్స్ మేనత్త అనిమాకొకావిడుండేది. అంటే ఆవిడ మేచ్ బాక్స్‌లో పట్టేదని కాదు అర్థం. ఆవిడ అగ్గిపెట్టె వాడకాన్ని గురించి ఒక పెద్ద థీరీ ప్రవేశపెట్టింది. బైదిబై అగ్గిపెట్టిలో ఎన్ని పుల్లలుంటాయి? ఎన్నో కొన్ని ఎవరూ లెక్కపెట్టరనుకోండి. కాని ఆవిడ ఏడాదికి డజను అగ్గిపెట్లు తెప్పించేదిట. పుల్లలన్నీ లెక్కపెట్టి పెట్టికి యాభయ్యో ఎన్నో సమంగా సర్దివుంచేది. రోజుకో పుల్ల చొప్పున నెలకు ముఫ్ఫై ఫిబ్రవరి అయితే ఇరవై ఎనిమిది పుల్లల్నే వాడేది. కొంచెం తుక్కు, ఓ పిడక ముక్క తీసుకుని దాలిముట్టించి అందుమీద పాలచట్టిని ఎక్కిస్తే అందులోంచే ఓ పిడకముక్క పటిగెళ్లి మరోందుకు మరోందుకు పొయ్యి రాజెయ్యాల్సిందేకాని మళ్ళీ ఛస్తే అగ్గిపుల్ల గీయటానికి రూల్లేదు, వీల్లేదు.

సామానుకొట్లో ఒక బుడ్డిదీపం వుండేది. ఆ గదిలో అసలు గాలే వుండదు కనుక ఆ దీపం చిమ్నీ లేకపోయేనా ఆరకుండా వెలిగేది. మావిడి టెంకల్ని ఎండబెట్టి ఆవిడ కిచెన్ ఫ్ల్యూయెల్లా వాడేది. అందులో కాస్తలోతుగావున్న టెంకను రెండుగాచీల్చి ఆ డిప్పను కిరసన్నూనె కొలిచి బుడ్డిలో పోయటానికి వుపయోగించేది. మామూలుగా రెండు డిప్పల నూనె. చుట్టాలొస్తే మరోడిప్ప పోసేది. హరికెన్‌లాంతర్లొచ్చాక ఒక మాటు భోయినాల్దగ్గిర వెలిగించినా మళ్లీ వెంటనే ఆర్పేసేది. గడపలు

దాహానికి బుడ్డిదీపం చాలును. రెండుకాయలు కిరసనాయలు వొస్మంతు రావాల్సిందే—దీపం వుండగానే ఇల్లు చక్కబెట్టుకోమనే సామెత అవిడ దగ్గరున్నించే పుట్టివుండాలి. సాయంత్రం కాగానే చీకటి పడకుండా పక్కలు వేయాల్సిందే-సద్దుళ్ల దీపం పెట్టకుండా జరిగిపోవాలి.

పిడకమీద కిరసనాయిలుపోసి నిప్పుముట్టించే ఆడది ఆడదేకాదని ఆవిడ మతం. బొగ్గుల కుంపటి వయ్యారాలు ఆవిడ ససేమిరా నప్పదు. కొబ్బరిపీచూ, కొబ్బరి డిప్పలు, ఎండు కొమ్మలు, గడ్డి తుక్కు వుండగా



పాలదాలిలో పిడకల నిప్పు వుండగా మళ్లీమళ్లీ అగ్గిపుల్లలు గీయడం, కిరసనాయిలుపోసి నిప్పు రాజెయ్యడం సంసార స్త్రీకి లాయకీ కాదనీ, యిటువంటి స్వల్ప విషయాల్లో జాగ్రత్త నేర్పు ఆడది చూపించకపోతే పెద్ద పెద్ద విషయాల్లో పెద్దపెద్ద తప్పులేసి సంసారాన్ని వీధిని పడేసి నవ్వుల పాల్జేసుకుంటారని ఆవిడ చెప్పేది, చేసి చూపించేది. ఇంట్లో అది లేదు, యిది లేదు, అది పోయింది యిది పోయింది అని ఆడది హార్మనీ పెట్టెలా సణగకూడదు. ఏ వస్తువైనా అయిపోయిందయి పోయిందనిపించెయ్య కూడదు, అగ్గిపెట్టి పడుకోవాలి.

ఒక కొబ్బరికాయ కొట్టి పచ్చడిచేస్తే ఎంత మందికి ఎన్ని పూటలు సర్దాలో యిప్పు డెవత్తకైనా తెలుసా? మావిడికాయ పప్పులో ఎన్ని మామిడికాయ ముక్కలు తరగాలి, ఎప్పుడు వేయాలి. దాన్ని ఎన్ని పూటలకి సర్ది ఎంతమందికైనా లేదనకుండా వడ్డించాలో అదంతా ఒక

అపూర్వమైన టెక్నిక్. చారుల్లోనూ పులుసుల్లోనూ పప్పులుసుల్లోనూ యింతింత పంచదార గరిటెల్తో పోసేస్తూంటారు తమకేం పట్టనట్టు, తమ సొమ్ముకానట్టు, ఆవిడ బెల్లం ముక్కలుగా కొట్టి ఇంజన్లో బొగ్గువేసినట్లు ఒకటో రెండో పులుసులోనో, చార్లోనో వేసేది. పంచదార డబ్బాలో అలా చెక్కు చెదరకుండా వుండాల్సిందే—దేవుడికూడా బెల్లముక్కే నైవేద్యం పెట్టి అది మళ్లీ తీసుకెళ్లి చార్లో పడేసేది. అప్పుడా చారుకూడా భగవత్ప్రసాదితమై పోయేది.

పిల్లలకీ, పెద్దవాళ్లకు ఒకమారు వడ్డించకూడదు. పొద్దున్న చద్దెన్నాలమాక పిల్లలు మళ్ళీ వంటయింటి వైపు తొంగి చూడకూడదు. వేసంకాలమైతే చద్దెన్నాలు మానేసి తరవాణీ పోసుగుని అందులోకి కాస్త మజ్జిగ జోడించి ఒకే అయిటంతో కొంచెం ఆకలుండగానే లేచిపోవాలి. రాత్రికి మిగిలిన కూరలు అయిపోయే పచ్చళ్లు చద్దెన్నాల్లో పిల్లలు కానిచ్చెయ్యాలి. అవేవీ లేకపోతేనే మాగాయి ముక్క ఆవకాయ పిండి వడ్డించడం. ఊరగాయలు తిన్నంత తిని విస్తరి దగ్గర పారేయడానికి వల్లకాదు. చద్దెన్నాలకు కంచాలేకాని విస్తరాకులు వాడకూడదు. అదోక అనవసరపు ఖర్చు!- పిల్లలు విస్తళ్ళెత్తటం చేతగాక యిల్లంతా ఎంగిలి మెతుకులు మజ్జిగ చారికలు కట్టేలా పోస్తారు. పింగాణీ కంచాలకి వంటింట్లో ఎందుకో నిషేధం వుండేది. మాయవెండి కంచాలు పిల్లలకి వాడే వారు. కంచం పూర్తిగా నాకేసి క్లీన్ప్లేట్ చూపించే వారికి మెరిటార్డరులో మరోచేగోడినో జంతికో ప్రయిజుండేది.

పిల్లలకి డబులిచ్చే ఆచారం లేనేలేదు. అన్నాలగ్గిర పిల్లలు మార్లు అడక్కూడదు. వేసింది తినడవేకాని పారేయకూడదు. భోజనాల దగ్గర చిన్నపిల్లలు ఆడపిల్లలైతే తొడలాగూలు, మొగపిల్లలు గోచీలు పెట్టుకోవాలి, నీళ్ళోసుకునేటప్పుడు పెట్టుకునే గోచీలు వేరు, భోజనాల దగ్గిర పట్టుగోచీలుండేవి. కాస్త పెద్దపిల్లలు చిన్నపిల్లలు పారేసింది తినెయ్యాలి. భోజనాల ముందు మంచినీళ్ళు తాకూడదు. భోంచేశాక మధ్యలో డెక్కెస్తేనూ మంచినీళ్లు. పళ్ళతోముకోడానికి మెత్తని ఆవుపేడతో

చేసిన పిడకలు కాల్చగా వచ్చిన కచ్చిక, తాటాకు, స్నానంచేసేటప్పుడు సున్నిపిండి షీకాయి తప్పితే కుంకుడుకాయ పులుసునో, సబ్బుబిళ్ళ - ఆడ పిల్లలు కొంచెం పెద్దవాళ్ళయాక మొహం రుద్దుకోడానికి మాత్రమే సబ్బు సబ్బుబిళ్ళ రెండేసి నెల్లు రావాల్సిందే. చద్దెన్నాలకి మారువడ్డనలూ నేతులూ వుండవు

పెద్దవాళ్లు పదింటికో పన్నెండింటికో భోయినాలు చేస్తే మళ్ళీ పిల్లలకు ఒంటిగంట భోయినాలు. పచ్చళ్లు వుంటే మళ్ళీ ఊరగాయలు దేనికి. ఊరగాయల్ని సంవత్సరమంతా వాడుకోవాలి గదా? నెయ్యి ఒక్కో-అయిటంకి ఒక్కసారే, మధ్యాహ్నం భోజనాల్లో మూడు తప్పితే నాలుగు అయిటమ్స్, పప్పు, కూర పులుసో, చారో తరువాత మజ్జిగ—సాధారణంగా రాత్రి మూడే అయిటమ్స్....పిల్లలకు మధ్యాహ్నం కూర చేస్తే రాత్రి పచ్చడి చారు మజ్జిగ - మధ్యాహ్నం మాత్రం పెరుగు శాంక్షనయేది. రాత్రిళ్ళ చారు ఎమస్ట్-మధ్యాహ్నపు వస్తువులు రాత్రికి మిగలకూడాదు. ఒహవేళ మిగిలితే పిల్లలు కానిచ్చేయాలి. రాత్రి మిగిలిన పచ్చళ్లు వగైరా మళ్ళీ పొద్దున్న చద్దెన్నాలలో కానిచ్చేయాలి.

ఉదయం కాఫీలు టిఫిన్లూ లేవు. కాని తరవాత్తరవాత పెద్దాళ్ళు కాఫీలు సేవించటం ఆరంభించారు. పిల్లలకి జ్వరాలొస్తే తప్ప కాఫీలు పట్టడం ఆచారం లేనేలేదు. కాఫీగిన్నెలు కాఫీకుంపట్లు వచ్చాకే ఓల్డార్డర్ ఛంజెత్ ఈల్డింగ్ పేస్ టు న్యూ అని చిన్న కుంపట్లు బొగ్గుల బస్తాలు కిరసనాయిలుపోసి నిప్పంటించడం వగైరా దూబరా అలవాట్లొచ్చాయి. ఏడాదికో అర్నెల్లకో సరిపడే కట్టెలు దొడ్లో వేయించు గుంటే అప్పు డప్పుడు వాటిని చీల్చి చిన్నకట్టెలు చేసి నెలనెలా వాడుకునేవారు. కొబ్బరి మట్టలూ కంపా పీచూ పిడకల్తోనే పొయ్యిలోకి సరిపోయేది. కాఫీలొచ్చాక పాలఖర్చు పెరిగిపోయింది. కాని అంతకుముందు పాడివుంటే పెరుగూ వెన్నా నెయ్యికి పిల్లలకీ తప్ప మరొకందుకు పాలవాడకం జరిగేదికాదు.

చేగోడీలు, చక్కిలాలు, జంతికలూ చేసి ఒ డబ్బాలోపోసి యింత

మినపసున్ని వుండ ముక్కో. అరిసెముక్కో దానికి జోడించి మధ్యాహ్నం పిల్లలకు ఫలారం పెట్టేవారు. మళ్ళీ మర్నాడే — మారు వడ్డన లేదు అరిచి గీ పెట్టినా.

పరుపులున్నా అవి చక్కగా చుట్టి చాపలో పెట్టి తాళ్లు కట్టి మీద దూలలకు వ్రేలాడదీసేవారు. పెద్దవాళ్లు కూడా జంబుఖానాలు తలగడలు ఓ దుప్పటీ మీదికి చలిగాలి వేస్తే పైపంచ ఆడవాళ్లకు పిల్లలకూ బొంతలుండేవి. పరుపు ప్రధాన మంత్రి అయితే బొంత ఉప ప్రధాని అన్నమాట. ఆడాళ్లు ముతక చీరలు కప్పుకునేవారు. బొంతమీద ఓ పాత చీర పక్కేసుకుని గదుల్లో తలుపులేసుకుని పడుకునే దంపతులూ వగైరా పరుపులూ మంచాలూ తలగడలూమంచి దుప్పట్లూ వాడేవారేమో కాని కొంపలో మెజారిటీ అంతా యిలా సింపుల్‌గా వున్నదాన్లో వున్నంత సర్దుకుని జీవించేవారు.

మానాన్న, బాబయ్యలూ మిగతా మేనత్తల్లూ అంతా మా పెద్ద మేనత్త పెంపకంలోనే పెరిగారు తల్లిలేని పిల్లలు కావటం వల్ల,అయితే ఆవిడ పెంపకం దయా దాక్షిణ్యాలు లేని పెంపకం కావటం వలన ఎప్పు డెప్పుడు పెద్దవాళ్లమయి చప్పున యీవిడ చేతుల్లోంచి బయటపడి స్వేచ్ఛగా బ్రతుకుదామా అని మా వాళ్ళ కుండేదిట. రోజుకి ఒక్కమాటే జడలు వేసి తలదువ్వేది. మళ్లీ మళ్ళీ తల రేపుకున్నా బట్టలు మాపుకున్నా చచ్చారన్న మాటే వాళ్లు సాయంత్రం దీపాల వేళకు పిల్లల భోజనాలయి పోవాలి. అంతా పక్కలమీద పడుకుని పద్యాలు శ్లోకాలు శబ్దలు వల్లే వేయాలి. అరుగులమీద పడుకున్న పెద్దవాళ్లు కీర్తనలూ వగైరాలు పాడు కుంటూ నిద్రపోయేవారు.పిల్లలు చాపలమీద కూర్చోవాలికాని కుర్చీలు బల్లలు ఎక్కకూడదు. మంచాలెక్క కూడదు. జ్వరం వచ్చినప్పుడే మంచం ఎక్కటం.

ఏ సీజన్లో ఆ పళ్లు తోటల్నుంచి వచ్చేవి. కూరలు కూడా దొడ్లో పెరటి తోటల్లో పండాల్సిందే లేనివి కొనడం పద్ధతిలేదు. ధాన్యం, పప్పులూ, మిరపకాయలు, చింతపండు ఏడాదికి సరిపడా ఒక్కసారే

కొనుక్కుని నిల్వచేసుకోవాలి. కొబ్బరి నూనెకూడా ఆడించుకునే వాళ్లు, సంకురాత్రికి పంట వచ్చినప్పుడు ధాన్యం అమ్మగా అందరికీ కొత్త బట్టలు వచ్చేవి, మళ్ళీ పండగ పండగకి కొనడాలు కుట్టించడాలు లేవు అయితే తరవాత్తరవాత కాఫీలు, ఇంగ్లీషు చదువులూ వచ్చి ఉద్యోగాలు ఊళ్ళేలడాలూ వచ్చాక జీవితమంతా తారుమారాయి వున్నదాంట్లో సంతృప్తిగా సుఖంగా క్రమబద్ధమైన జీవితం గడపటం చాలా కష్టమైపోయింది. అల్లాగే మా పెద్ద మేనత్త నగలు చేయించుకుంది. పెద్ద యిల్లు కట్టించుకున్నారు. తోటలు కొన్నారు, పొలాలు కొన్నారు ఇంతకూ అవిడ భర్త సంపాయించినది నెలకు పఖ్ఖైలుగో పద్దెనిమిదో....అంతే ఆవిడ ధీరి. జీవితం మనం చెప్పినట్లు వినాలి అది చెప్పినట్టు మనం వినకూడదు.

మాకు వున్నాయ్ స్వగతాలు అన్నట్లు, నాకూ వున్నారు నలుగురు మేనత్తలు, మా కుటుంబ సామ్రాజ్యాన్ని నాలుగు రాష్ట్రాలు చేస్తే ఒక్కొక్క రొక్కక్క రాష్ట్రానికి గవర్నరో ముఖ్యమంత్రో అయి తీరుతుంది. మా పెద్ద మేనత్తగారు మా చెప్పగారపిటే అవిడ పెరిఖివ్ డిక్టేటర్....అటు సూర్యుడిటు గ్రుంక వలసిందే - ఆవిడ మాటకు నో తిరుగు. ఆవిడముందు అప్పడాల కార్టూనిస్టులు వడియాలు వేయించుకుంటూ కూర్చోవల్సిందే. సంస్కృతం పంచకావ్యాలూ చెప్పగుంది. ఎమ్మెల్సీ ఖిమ్మేల్సీ అప్పడాలు వేయింనట్లు వేయించెయ్య గల్దు, ఆవిడే ప్లానింగ్ మినిష్టరో, ఫైనాన్సో అయితే మన విదేశాలకు అప్పులిద్దుం పట్టుకు పోంద్రా రూపాయికి బేడ వడ్డీకని. రాట్నం వడికి నూలుతీసి దుప్పటి నేయించి తను వడికిన నూల్తో నేసి ఖద్దరు చీర కట్టుకుని ఆవిడ కాకినాడ కాంగ్రెస్ సభకు వెళ్ళి గాంధీగార్ని చూసి నమస్కరించి వచ్చింది. ఆవిడ పేరు చెప్పితే టెర్రర్—మా చుట్టాల్లో ఆడాళ్ళూ మగాళ్ళూ కూడా ఆవిడ స్టాండప్ అంటే స్టాండప్ సిట్డవునంటే సిట్డవునే - ఇందిరా గాంధీని తీసుకొచ్చి రెండ్రోజులు మా పెద్ద మేనత్త కంట్రోల్లో పెడితే అవిడ క్రమ శిక్షణా రాహిత్యమంతా ఎక్కడిదక్కడ ఎగిరిపోవాల్సిందే! నియంతృత్వమేకాని మన కంట్రీ సోషలిజానికి అన్‌ఫిట్టని ఆవిడ చేత ఇంపోజిషను రాయించీగల్దు. బైది బై ఆవిడిప్పుడ్లెదులెండి చచ్చి స్వర్గా

నుంది— అందుకే యింత ఫ్రీగా రాస్తున్నా - నోట్లో వేళ్ళెట్టుకుని ముక్కున వేవిడి కారుస్తూ బిళ్ళో కెళ్ళ కుండా వీధి గుమ్మంల్లో నిలుచుంటే మావారికి [అప్పుడు హి యీజ్ ఏ నాటీ స్మాల్‌బోయ్] కొంత పిక్క పెట్టిందట. అది మా మ్యారేజియ్యా క్కూడా అ ట్రేడ్ మార్క్ అల్లాగే వుంది. అఫ్‌కోర్స్ మావాళ్ళంతా యువర్ మోస్ట్ ఒబిడియంట్ సర్వెంట్లలాగుండేవారు ఆవిడ ముందు. అనార్కీ అంటే ఆవిడకు వళ్ళుమంట. మా మదర్ శోభనపు పెళ్ళి కూతుర్ని తమలపాకు తొడిమలు సరిగా తీయలేదని నెత్తిమీద మొట్టే సరికి గుడ్లలో నీళ్లు తిరిగాయట. అఫ్‌కోర్స్ నేను పుట్టలేదనుకోండి. నాకావిడ పేరేపెట్టారు. మై నేమ్ యీజ్ సీతామహాలక్ష్మి నాట్ మాచెప్ప నేనావిడకు క్వయిటాపొజిట్....అందుకే మా వారు ఎన్ని వందలిచ్చినా వేలుతెచ్చినా మా సంసారం యిలా వుంది మా పకోడిల దొడ్డమ్మ ఒహా విడుంది. ఆవిడ గురించి మరో మాట చెప్తాను. సో-సో-